

RNI No: APTEL/2021/80174

# మన జనప్రగతి

జనం కోసం. అక్షర ప్రగతి..

తెలుగు దినపత్రిక

www.manajanapragathi.com

managanapragthi@gmail.com

సంపుటి : 07 | సంచిక : 58 | పేజీలు : 08 | వెల : రూ. 2/ | 27-03-2024 | వైయస్ఆర్ కడప జిల్లా

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


## కాన్వాయ్‌పై ఆత్మాహుతి దాడి

### ఆరుగురు చైనా పౌరుల మృతి



న్యూ ఢిల్లీ మన జనప్రగతి మార్చి 26:- పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి బీభత్సం సృష్టించింది. చైనా డ్రైవర్ సహా ఐదుగురు ఇంజనీర్లు మృతి చెందారు. ఖైబర్ పఖ్తుంఖ్వా రాష్ట్రంలో ఈ ఆత్మాహుతి దాడి జరిగింది. ఆరుగురు చైనా పౌరులు మృతి చెందారని అధికారులు వెల్లడించారు మంగళవారం పాక్‌లో ఆత్మాహుతి బాంబర్ జరిపిన దాడిలో ఐదుగురు చైనా జాతీయులు.. వారి డ్రైవర్ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. చైనా ఇంజనీర్ల కాన్వాయ్.. ఇస్లామాబాద్ నుంచి ఖైబర్ పఖ్తున్‌ఖ్వా ప్రావిన్స్‌లోని వారి క్యాంప్‌కు వెళు తుండగా ఈ ఆత్మాహుతి దాడి జరిగింది. ఆత్మాహుతి బాంబర్ భారీ పేలుడు పదార్ధాలతో వాహనాన్ని ఢీకొట్టడంతో ఆరుగురు చైనా పౌరులు ప్రాణాలు కోల్పోయారని పోలీసులు తెలిపారు.

## బ్రిడ్జిని ఢీకొట్టిన నౌక..

### నదిలో వాహనాలు పడి పలువురు మృతి



న్యూ ఢిల్లీ మన జనప్రగతి మార్చి 26:- అమెరికాలో ఘోర ప్రమాదం జరిగింది. మేరీల్యాండ్ రాష్ట్రంలోని బాల్టిమోర్ ప్రాంతంలో ఉన్న ఫ్రాన్సిస్ స్కాట్ కీ బ్రిడ్జి కుప్పకూలిపోయింది. పటాపస్కో నదిపై నిర్మించిన ఈ బ్రిడ్జిని ఓ భారీ కంటైనర్ షిప్ ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో బ్రిడ్జిపై ప్రయాణిస్తున్న వాహనాలు ఆ నీటిలో పడిపోయాయి. ఆ నౌక బ్రిడ్జిని ఢీకొట్టడం, దాంతో బ్రిడ్జి కూలిపోతున్న దృశ్యాలను అక్కడికి కొంత దూరంలో ఉన్న కొందరు వ్యక్తులు వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో తెగ వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనలో చాలా మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం తెల్లవారుజామున పటాపస్కో నదిలో ప్రయాణిస్తున్న ఒక భారీ నౌక.. ఫ్రాన్సిస్ స్కాట్ కీ బ్రిడ్జిని ఢీకొట్టింది. సింగపూర్ జెండా కలిగిన ఆ నౌక.. బాల్టిమోర్ నుంచి శ్రీలంకలోని కొలంబోకు ప్రయాణిస్తోంది. ఆ నౌక పేరు దాలి అని అధికారులు వెల్లడించారు. నౌక ఢీకొట్టి బ్రిడ్జి కూలిపోవడంతో.. ఆ బ్రిడ్జి వైపుకు వచ్చే అన్ని రహదారులను మూసివేసినట్లు మేరీల్యాండ్ ట్రాన్స్‌పోర్ట్ అధికారులు పేర్కొన్నారు. ఈ సమయంలో బ్రిడ్జిపై ప్రయాణిస్తున్న 7 వాహనాలు ఆ పటాపస్కో నదిలో పడిపోయినట్లు బాల్టిమోర్ సిటీ ఫైర్ శాఖ అధికారులు తెలిపారు. వాహనాల్లో ప్రయాణిస్తున్న 20 మంది ప్రయాణికులు ఆ నదిలో పడిపోయినట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రమాదం జరిగినపుడు తీసిన వీడియోలు సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. అయితే మృతుల సంఖ్య ఖచ్చితంగా తెలియరాలేదని.. పటాపస్కో నదిలో గాలింపు చర్యలు చేపట్టామని ఆపరేషన్ పూర్తి అయిన తర్వాత ఎంతమంది ఉన్నారు అనేది తెలుస్తుందని అధికారులు పేర్కొన్నారు.

## జర్మనీ దారిలోనే అమెరికా..

### కేజ్రీవాల్ అరెస్ట్‌పై కీలక వ్యాఖ్యలు..



న్యూ ఢిల్లీ మన జనప్రగతి మార్చి 27:-లిక్కర్ పాలసీ కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ని ఈడీ అరెస్ట్ చేసింది. కోర్టు ఆయనను ఈడీ కస్టడీకి అప్పగించింది. ఈ నేపథ్యంలో ఆయన అరెస్టుపై అమెరికా స్పందించింది. కేజ్రీవాల్ అరెస్టుకు సంబంధించిన నివేదికలను అమెరికా ప్రభుత్వం పర్యవేక్షిస్తోంది. ప్రస్తుతం జైలులో ఉన్న ముఖ్యమంత్రి మరియు ప్రతిపక్ష నాయకుడికి ''న్యాయమైన, పారదర్శక, సమయానుకూల న్యాయప్రక్రియ'' ఉండేలా భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆ దేశ విదేశాంగ శాఖ ప్రతినిధి అన్నారు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇతర భారతీయ పౌరుల మాదిరిగానే కేజ్రీవాల్‌కి కూడా న్యాయమైన, నిష్పాక్షిక విచారణకు అర్హులని ఇటీవల జర్మనీ విదేశాంగ కార్యాలయం చెప్పిన కొద్ది రోజుల తర్వాత అమెరికా కూడా కేజ్రీవాల్ అరెస్టుపై స్పందించింది. "న్యాయవ్యవస్థ యొక్క స్వాతంత్ర్యం మరియు ప్రాథమిక ప్రజాస్వామ్య సూత్రాలకు సంబంధించిన ప్రమాణాలు ఈ కేసులో కూడా వర్తిస్తాయని మేము భావిస్తున్నాము మరియు ఆశిస్తున్నాము" అని జర్మనీ ప్రభుత్వ ప్రతినిధి శుక్రవారం చెప్పారు అయితే, జర్మనీ వ్యాఖ్యలకు భారత్ తీవ్రంగా స్పందించింది. భారత ప్రభుత్వం జర్మన్ రాయబారిని పిలిపించింది, భారత అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవద్దని తీవ్రంగా చెప్పింది. ప్రస్తుతం అమెరికా విషయంలో కూడా భారత్ ఇదే వైఖరి అవలంభించే అవకాశం ఉంది.

## మైక్రోసాఫ్ట్ విండోస్‌కు కొత్త బాస్..

### బ్యాక్‌గ్రౌండ్ ఇదే!



న్యూ ఢిల్లీ మన జనప్రగతి మార్చి 26:- మైక్రోసాఫ్ విండోస్, సర్ఫేస్ విభాగాలకు అధిపతిగా ఐఐటీ మద్రాసు పూర్వ విద్యార్థి పవన్ దావులూరిని కంపెనీ నియమించింది. ఈ విభాగానికి నాయకత్వం వహించిన పనోస్ పనయ్ గతేడాది అమెజాన్‌లో చేరారు. దీంతో ఆయన స్థానంలో పవన్‌కు బాధ్యతలు అప్పగించారు. మైక్రోసాఫ్ట్‌లో పవన్ 2001లో చేరారు. దాదాపు మూడేళ్లుగా కంపెనీలో కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్‌గా విధులు నిర్వర్తించారు. పవన్.. ఐఐటీ మద్రాసులో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1999లో అమెరికాలోని మేరీల్యాండ్ విశ్వవిద్యాలయంలో ఎంఎస్ పట్టా అందుకున్నారు. కెరీర్ ప్రారంభం నుంచే మైక్రోసాఫ్ట్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. దాదాపు 23 ఏళ్లకు పైగా మెక్రోసాఫ్ట్‌లో అనుభవం ఉంది. 2001లో రిలయబిలిటీ కాంపోనెంట్ మేనేజర్‌గా పదవి చేపట్టారు. వీటితో పాటు మైక్రోసాఫ్ట్‌లో వివిధ పదవులు కైడా నిర్వహించారు. తాజా నియామకానికి ముందు ఆయన విండోస్ సిలికాన్ అండ్ సిస్టమ్స్ ఇంటిగ్రేషన్‌కు కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్‌గా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. ఇదిలా ఉంటే మైక్రోసాఫ్ట్‌లో డీప్‌మైండ్ విభాగం మాజీ సహ వ్యవస్థాపకుడు ముస్తఫా సులేమాన్‌ను ఏఐ బ్రాంచ్ అధిపతిగా ప్రకటించింది. ఆ తర్వాత పవన్‌కు కీలక బాధ్యతలు అప్పగించింది. తాజా నియామకంతో ఆయన అమెరికా టెక్ కంపెనీల్లో అత్యున్నత పదవులు చేపట్టిన భారతీయుల జాబితాలో చోటు దక్కించుకున్నారు. గతంలో విండోస్, సర్ఫేస్ విభాగాలకు వేర్వేరుగా అధిపతులు ఉండేవారు. తాజాగా పవన్‌కే రెండింటి బాధ్యతనూ మైక్రోసాఫ్ట్ అప్పగించింది.

## పెరుగుతున్న వేసవి ఎండలు..

### ఓటర్లకు ఈసీ కీలక సూచనలు..



న్యూ ఢిల్లీ మన జనప్రగతి మార్చి 26:- వేసవి ఎండలు ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ మాసం రాకముందే దేశంలోని చాలా ప్రాంతాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. ఈ ఏడాది వేసవి కాలంలో వేడిగాలులు, ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) అంచనా వేసిన నేపథ్యంలో ఓటర్ల భద్రత కోసం లోక్‌సభ ఎన్నికల ముందు భారత ఎన్నికల సంఘం(ఈసీ) ఈరోజు కీలక సూచనలు జారీ చేసింది. మార్చి నుంచి మే వరకు దేశంలోని పలు ప్రాంతాల్లో సాధారణం కన్నా ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. లోక్‌సభ ఎన్నికల కోసం ఇప్పటికే ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది. ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు 7 విడతల్లో ఓటింగ్ ప్రక్రియ కొనసాగనుంది. జూన్ 4న ఫలితాలు వెల్లడించనుంది.

**ఎండల నేపథ్యంలో ఈసీ సూచనలు:**


ముఖ్యంగా మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల మధ్య ఎండలో బయటకు వెళ్లడం మానుకోండి. దాహం వేయకపోయినా, వీలైనంత తరచుగా తగినంత నీరు త్రాగాలి. తేలికైన, లేత-రంగు, వదులుగా మరియు పోరస్ కాటన్ దుస్తులను ధరించండి. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు రక్షణ కళ్లజోళ్లు, గొడుగు/టోపీ, బూట్లు లేదా చప్పల్స్ ఉపయోగించండి. బయట ఉష్ణోగ్రత ఎక్కువగా ఉన్నప్పుడు శ్రమతో కూడిన కార్యకలాపాలను నివారించండి. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల మధ్య బయట పని చేయడం మానుకోండి. ప్రయాణిస్తున్నప్పుడు, మీతో పాటు నీటిని తీసుకెళ్లండి. శరీరాన్ని డీహైడ్రేట్ చేసే ఆల్కహాల్, టీ, కాఫీ మరియు కార్బోనేటేడ్ శీతల పానీయాలకు దూరంగా ఉండండి. అధిక ప్రోటీన్ కలిగిన ఆహారాన్ని మానుకోండి మరియు పాత ఆహారాన్ని తినవద్దు మీరు బయట పని చేస్తున్నట్లయితే, టోపీ లేదా గొడుగును ఉపయోగించండి మరియు మీ తల, మెడ, ముఖం మరియు అవయవాలపై తడి

-2లో

## మాతో చేరడానికి ...

## వరుణ్ గాంధీకి స్వాగతం...

### కాంగ్రెస్ ఆఫర్..



న్యూ ఢిల్లీ మన జనప్రగతి మార్చి 26:- బీజేపీ నేత వరుణ్ గాంధీకి కాంగ్రెస్ పార్టీ స్వాగతం పలుకుతోంది. తమ పార్టీలో చేరాలని సూచిస్తోంది. ఇటీవల బీజేపీ లోక్‌సభ అభ్యర్థుల 5వ జాబితాలో వరుణ్ గాంధీని తప్పించింది. ఉత్తర్ ప్రదేశ్ పిలిభిత్ ఎంపీ స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీగా ఉన్న వరుణ్ గాంధీని కాదని, ఆ స్థానాన్ని మాజీ కేంద్ర మంత్రి జితిన్ ప్రసాదకు కేటాయింది. గత కొంత కాలంగా

-2లో

# సీఎం పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేయాలంటూ బీజేపీ ఆందోళన..



న్యూ ఢిల్లీ మన జనప్రగతి మార్చి 26:- దేశ రాజధాని ఢిల్లీలో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), ప్రతిపక్ష పార్టీ భారతీయ జనతా( బీజేపీ) పార్టీల ఆందోళనలతో అట్టుడుకుతోంది. ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ అరెస్ట్‌కు నిరసనగా ఆప్ శ్రేణులు గత మూడు రోజులుగా నిరసన చేస్తుండగా.. ఇక, కేజ్రీవాల్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలంటూ మంగళవారం బీజేపీ శ్రేణులు ఆందోళనకు దిగారు. దీంతో మూడు రోజులుగా ఆందోళనల్లో పాల్గొంటున్న ఆప్ నేతలను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకుని ఆ తర్వాత వదిలి వెళ్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం ఢిల్లీలో బీజేపీ శ్రేణులు కూడా ఆందోళనలు చేస్తున్నారు. దీంతో పోలీసులు కమలం పార్టీ నేతలను కూడా అదుపులోకి తీసుకుంటున్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన వాళ్లలో ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ కూడా ఉన్నారు. అయితే, ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఇటీవల ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఆయన ఈడీ కస్టడీలో ఉన్నారు. అరెస్టైనా కూడా సీఎం పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేయకుండా ఈడీ కస్టడీనుంచే సీఎంగా ఆదేశాలు జారీ చేస్తున్నారు. దాంతో కేజ్రీవాల్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామాచేయాలని బీజేపీ డిమాండ్ చేస్తుంది

# తొలిసారి ఆసియా బిలియనీర్ రాజధానిగా ముంబై




ముంబై మన జనప్రగతి మార్చి 26:- ఆసియా బిలియనీర్ క్యాపిటల్‌గా తొలిసారి భారత ఆర్థిక రాజధాని ముంబై నిలిచింది. ముంబైలో మొత్తం 92 మంది బిలియనీర్లు మాత్రమే ఉండగా.. ఈ సంఖ్య బీజింగ్‌లో 91గా ఉంది. ఈ మేరకు తాజాగా, హురూన్ రీసెర్చ్ 2024 గ్లోబల్ రిచ్ లిస్ట్ ఈ జాబితాను రిలీజ్ చేసింది. అయితే, హురూన్ లిస్ట్ ప్రకారం.. ఓవరాల్‌గా చూసినట్లయితే చైనాలో మొత్తం 814 మంది బిలియనీర్లు ఉన్నారు. భారత్‌లో కేవలం 271 మంది బిలియనీర్లు ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా చూసినట్లయితే అత్యధిక బిలియనీర్లు కలిగిన జాబితాలో న్యూయార్క్ 119 మంది బిలియనీర్లతో తొలి స్థానంలో నిలిచింది. 97 మంది బిలియనీర్లతో లండన్ రెండో స్థానంలో నిలిచింది. ఇక, ముంబై ఈ లిస్టులో 92 మంది బిలియనీర్లతో థర్డ్ ప్లేస్ లో నిలిచింది. హురూన్ లిస్ట్ ప్రకారం.. ఈ సంవత్సరంలో ముంబైలో కొత్తగా 26 మంది బిలియనీర్లు వచ్చి చేరగా.. ఇదే సమయంలో బీజింగ్ మాత్రం 18 మంది బిలియనీర్లను పూర్తిగా కోల్పోయింది. అలాగే, ముంబైలోని మొత్తం బిలియనీర్ల సంపద ఏకంగా 47 శాతం మేర పెరిగి 445 బిలియన్ డాలర్లకు చేరుకోగా.. ఇది భారత కరెన్సీలో చూస్తే 37 లక్షల కోట్ల రూపాయలకు పైనే ఉంది. మరోవైపు, బీజింగ్‌లోని మొత్తం బిలియనీర్ల సంపద 28 శాతంపైగా పడిపోయి 265 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇది భారత కరెన్సీలో చూసినట్లయితే 22 లక్షల కోట్ల రూపాయలుగా ఉంది.అలాగే, ముంబైలో ఎక్కువ సంపద ముకేశ్ అంబానీ దగ్గరే ఉన్నట్లు తెలిపింది. ఏడాది వ్యవధిలో చూసినా ఆయన సంపదే భారీగా పెరిగిపోయింది. ఇక ఎనర్జీ, ఫార్మాష్యూటికల్స్ లాంటి రంగాల్లో సంపద సృష్టి ఎక్కువగా పెరిగింది. ఇక, ఏడాదిలో బిగ్గెస్ట్ వెల్త్ గెయినర్‌గా మంగళ్ ప్రభాత్ లోధాదే రియల్ ఎస్టేట్ దిగ్గజం నిలిచింది. ప్రపంచ కుబేరుల జాబితాలో భారతీయుల సంఖ్య కాస్త తగ్గింది.. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ మాత్రం 10వ స్థానంలో నిలిచారు. ఇక అదానీ గ్రూప్ బాస్ గౌతమ్ అదానీ 15వ స్థానంలో ఉండిపోయారు.

# దేశం ప్రశాంతంగా ఉండాలంటే మోడీ అధికారంలోకి రావొద్దు..



చెన్నై మన జనప్రగతి మార్చి 26:- లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్.. పార్టీ అభ్యర్థుల కోసం పలు నియోజకవర్గాల్లో పర్యటిస్తూ ప్రజలను ఓట్లు అడుగుతున్నారు. కాగా, తన పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరుతున్నారు. మంగళవారం ఉదయం తూత్తుకుడి జిల్లాలో స్టాలిన్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తన సోదరి, ఎంపీ కనిమొళితో కలిసి తూత్తుకుడిలోని సీఎం స్టాలిన్ కూరగాయల మార్కెట్‌తో పాటు మత్స్యకారుల కాలనీలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీపై హాట్ కామెంట్స్ చేశారు. దేశం ప్రశాంతంగా ఉండాలంటే మోడీ తిరిగి అధికారంలోకి రావొద్దని వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోడీ మళ్లీ ప్రధాని అయితే దేశమంతా అల్లర్లతో అల్లకల్లోలంగా మారుతుందని ఓట్లర్లను ఆయన హెచ్చరించారు. అయితే, నరేంద్ర మోడీని మళ్లీ అధికారంలోకి రాకుండా అడ్డుకోవడమనేది తమిళనాడు ప్రజల చేతుల్లో ఉంది.. బీజేపీ మళ్లీ గెలిస్తే సమాజంలో విష బీజాలు నాటుతదని ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ విమర్శలు గుప్పించారు. ఈ ప్రచారం సందర్భంగా స్థానికులు సీఎం స్టాలిన్ తో ఫొటోలు, సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు.


# బీజేపీ ఆరో జాబితా విడుదల..



న్యూ ఢిల్లీ మన జనప్రగతి మార్చి 26:- లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఆరో జాబితాను బీజేపీ విడుదల చేసింది. ముగ్గురు అభ్యర్థులతో కూడిన జాబితాను బీజేపీ హైకమాండ్ వెల్లడించింది. రాజస్థాన్‌కు చెందిన రెండు నియోజకవర్గాలు, మణిపూర్‌కు చెందిన ఒక నియోజకవర్గానికి అభ్యర్థులను ప్రకటించింది. రాజస్థాన్‌లోని కరౌలీ ధోల్పూర్ (ఎస్సీ), దౌసా నియోజకవర్గాలు, ఇన్నర్ మణిపూర్ నియోజకవర్గానికి అభ్యర్థులను వెల్లడించింది. తొలి విడతలో 195 మందిని, రెండో విడతలో 72 మందిని, మూడో విడతలో 9 మందిని, నాల్గో విడతలో 15 మందిని, ఐదో విడతలో 111 మంది అభ్యర్థులను ప్రకటించింది. ఇప్పటి వరకు మొత్తం 405 మంది అభ్యర్థులను అధిష్టానం ప్రకటించింది. మరికొన్ని స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక కోసం కమలనాథులు కసరత్తు చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఈసారి రికార్డ్ స్థాయిలో ఫలితాలు సాధించేందుకు కాషాయ పార్టీ నేతలు ప్రణాళికలు రచిస్తున్నారు. ఎన్డీఏకు 400కు పైగా స్థానాలు కట్టబెట్టాలని ప్రజలకు ప్రధాని మోడీ పిలుపునిస్తున్నారు. వికసిత్ భారత్ కోసం ప్రజలు బీజేపీకి మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు.దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక ఎన్నికల కోసం ఇప్పటికే ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. మొత్తం ఏడు విడతల్లో పోలింగ్ జరగనుంది. తొలి విడత ఏప్రిల్ 19న పోలింగ్ జరగనుంది. చివరి విడత జూన్ 1న జరగనున్నాయి. ఇక ఫలితాలు జూన్ 4న విడుదల కానున్నాయి. అధికారం కోసం ఇండియా కూటమి-ఎన్డీఏ కూటమి తలపడుతున్నాయి. విజయంపై ఎవరి అంచనాలు వారికి ఉన్నాయి.

# తీహార్ జైలుకు కవిత..

## ఏప్రిల్ 9 వరకు జ్యూడిషియల్ రిమాండ్..



న్యూ ఢిల్లీ మన జనప్రగతి మార్చి 26:- ఏప్రిల్ 9 వరకు ఎమ్మెల్సీ కవితకు స్పెషల్ కోర్ట్ జ్యూడిషియల్ రిమాండ్ విధించింది. కవిత మధ్యంతర బెయిలుపై ఒకటో తేదీన విచారణ చేపట్టనుంది. ఈ నేపథ్యంలో కవితను అధికారులు జైలుకు తరలిస్తున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసు దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన విషయం తెలిసిందే.. ఈ కేసులో ఇప్పటికే ఢిల్లీ సీఎం, ఎమ్మెల్సీ కవిత అరెస్టయ్యారు. ఈ కేసులో కవిత కస్టడీ నేటితో ముగిసింది. అయితే వాదోపవాదాలు ముగిసిన తరువాత స్పెషల్ కోర్టు కవితకు ఏప్రిల్ 9 అనగా 15 రోజులు రిమాండ్ విధించింది. కవితను ఈడీ అధికారులు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా రౌస్ అవెన్యూ కోర్టులో కవిత బెయిల్ పిటిషన్, ఈడీ కస్టడీ పిటిషన్లపై సుదీర్ఘ వాదనలు కొనసాగాయి. ఈ సందర్భంగా 15 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీకి అప్పగించాలని ఈడీ కోరింది. ఈ కేసులో కొందరిని అదుపులోకి తీసుకున్నామని, మరికొందరిని ప్రశ్నిస్తున్నామని చెప్పారు. కవిత ఇప్పటికే 10 రోజుల పాటు ఈడీ కస్టడీలో ఉన్నారు. మద్యం కుంభకోణంలో రూ.100 కోట్ల ముడుపులపై ఆరాతీసింది ఈడీ. ఈ వ్యవహారానికి కవిత నాయకత్వం వహించారని చార్జిషీట్ దాఖలు చేశారు. అయితే తన కొడుకు పరీక్షల దృష్ట్యా మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని కవిత పిటిషన్ దాఖలు చేశారు. కాగా.. ఈ పిటిషన్‌పై వివరణ ఇచ్చేందుకు ఈడి సమయం కోరడంతో రౌస్ అవెన్యూ కోర్టు ఉత్తర్వులను రిజర్వ్ చేసింది. అనంతరం కవితకు న్యాయస్థానం జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.

# వాలంటీర్లపై అచ్చెన్నాయుడు కీలక ప్రకటన

## ఆయన వ్యాఖ్యలు వ్యక్తిగతం



విజయవాడ మన జనప్రగతి మార్చి 26:- వాలంటీర్లపై బొజ్జల సుధీర్ రెడ్డి వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తెలిపారు. అధికారంలోకి రాగానే వాలంటీర్లకు మెరుగైన జీతభత్యాలు, సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. శ్రీ కాళహస్తి నియోజకవర్గంలో ఉన్న కొందరు వాలంటీర్లు వైసీపీ ఎమ్మెల్యే, అభ్యర్థి బియ్యపు మధుసూదన్ రెడ్డితో కుమ్మక్కై అరాచకాలు, ఆగడాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ నియమ నిబంధనలు, ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించిన వాలంటీర్లపై శ్రీ కాళహస్తి టీడీపీ అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి వ్యాఖ్యలు చేశారన్నారురు. ఆ వ్యాఖ్యలు కేవలం ఆయన వ్యక్తిగతం మాత్రమేనని అచ్చెన్నాయుడు తెలిపారు.

**వారిని సమర్థించం...**

తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వాలంటీర్లను కొనసాగించడంతో పాటు వారికి మెరుగైన సదుపాయాలు, జీతభత్యాలు కల్పిస్తామని గతంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారని, ఇదే తెలుగుదేశం పార్టీ వైఖరి అని అచ్చెన్న తెలిపారు.. ప్రజా ప్రయోజన కార్యక్రమాలను గాలికి వదిలేసి వైసీపీ చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొంటూ అరాచకం చేస్తున్న వాలంటీర్లను తెలుగుదేశం పార్టీ సమర్థించదని తెలిపారు. ఇప్పటికే ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి వైకాపా చట్ట వ్యతిరేకత కార్యక్రమాల్లో పాల్గొన్న 200 మందికి పైగా వాలంటీర్లు సస్పెండ్ అయ్యారని, వారిపై క్రిమినల్ కేసులు పెట్టారని అచ్చెన్నాయుడు గుర్తు చేశారు.

# పెరుగుతున్న వేసవి

(మొదటిపేజీ తరువాయి)

గుడ్డను కూడా ఉపయోగించండి పార్క్ చేసిన వాహనాల్లో పిల్లలను, పెంపుడు జంతువులను వదిలి వెళ్లవద్దు మీకు అనారోగ్యం అనిపిస్తే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి. ORS, లస్సీ, తోరణి (బియ్యం నీరు), నిమ్మకాయ నీరు, మజ్జిగ వంటి ఇంట్లో తయారుచేసిన పానీయాలు వాడండి, ఇవి శరీరాన్ని తిరిగి హైడ్రేట్ చేయడానికి సహాయపడతాయి. జంతువులను నీడలో ఉంచండి మరియు వాటిని త్రాగడానికి పుష్కలంగా నీరు ఇవ్వండి. మీ ఇంటిని చల్లగా ఉంచండి, కర్టెన్లు, షట్టర్లు లేదా సన్‌షేడ్‌లను ఉపయోగించండి, రాత్రి కిటికీలను తెరవండి. ఫ్యాన్లు, తడి దుస్తులను వాడండి మరియు తరచుగా చల్లటి నీటితో స్నానం చేయండి.

# అలరించిన చెక్కభజన పోటీలు

యాడికి మన జనప్రగతి మార్చి 26:- శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో చెక్కభజన పోటీలు పిన్నేపల్లి గ్రామనికి చెందిన చెక్కభజన బృందం (నారాయణస్వామి ) వారిచే ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్, బొంబాయి బ్రదర్ వెంకటనాయుడు, ఆలయ ధర్మకర్త బొంబాయి రామిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# మాతో చేరడానికి ...

(మొదటిపేజీ తరువాయి)

వరుణ్ గాంధీకి ఈ సారి ఎంపీ టికెట్ ఇవ్వకపోవచ్చనే ప్రచారం నేపథ్యంలో బీజేపీ అన్నంత పనిచేసింది. అయితే, ఆయన తల్లి మేనకాగాంధీని సుల్తాన్ పూర్ నుంచి బీజేపీ బరిలోకి దించింది కాంగ్రెస్ సీనియర్ నేత అధీర్ రంజన్ చౌదరి, వరుణ్ గాంధీని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. గాంధీ కుటుంబంతో సంబంధం ఉందనే కారణంగానే ఆయనకు బీజేపీ టికెట్ ఇవ్వలేదని అధీర్ ఆరోపించారు. " అతను (వరుణ్ గాంధీ) కాంగ్రెస్‌లో చేరాలి. అతను చేరితే మేము సంతోషిస్తాము. అతను బాగా చదువుకున్న రాజకీయ నాయకుడు. మంచి ఇమేజ్ ఉన్న నాయకుడు. గాంధీ కుటుంబంతో సంబంధాలు ఉన్నాయి. దీని కారణంగానే బీజేపీ ఆయనకు టికెట్ ఇవ్వలేదు. వరుణ్ గాంధీ కాంగ్రెస్‌లో చేరాలని మేము కోరుకుంటున్నాము" అని అధీర్ అన్నారుఅయితే, ఒక వేళ బీజేపీ టికెట్ నిరాకరిస్తే ఇండిపెండెంట్‌గా బరిలో దిగేందుకు సిద్ధంగా ఉన్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే తన సహచరుల ద్వారా నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలు, పిలిభిత్‌లో ప్రచారం కోసం వాహనాలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై వరుణ్ గాంధీ శిబిరం నుంచి ఎలాంటి అధికారిక సమాచారం మాత్రం రాలేదు. గతంలో యూపీలోని యోగి ఆదిత్యనాథ్ సర్కార్‌పై పలు సందర్భాల్లో విమర్శలు చేసిన వరుణ్ గాంధీ, బీజేపీతో చాలా అంశాల్లో విభేదిస్తున్నారు.

# గంజాయి అడ్డాగా హైదరాబాద్

## 30 కేజీలు సీజ్ చేసిన ఎస్ఓటీ పోలీసులు



హైదరాబాద్ మన జనప్రగతి మార్చి 26:- రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో గంజాయి స్మగ్లింగ్ ముఠా గుట్టును రట్టు చేసింది. రూ.11 లక్షల విలువ చేసే 30 కేజీల గంజాయి సీజ్ చేసింది. గంజాయి ని బ్రౌన్ కలర్ ప్యాకెట్స్ లో ప్యాకింగ్ చేసిన ఆటోలో దాచి స్మగ్లింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్ చేయగా.. మరొకరు పరారీ ఉన్నారు. పాత బస్తీ కి చెందిన మహ్మద్ అయాన్, మహ్మద్ మొయినుద్దీన్, దీపక్ పటేల్ పై ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఒరిస్సా కు చెందిన దీపక్ పాటిల్ గంజాయిని భద్రాచలం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. సుమారు 30 కేజీల గంజాయిని ఆటో ట్రాలీ లో హైదరాబాద్ కు స్మగ్లింగ్ చేస్తున్నట్లు వెల్లడించారు. దీపక్ పాటిల్, స్నేహితుడు మొయినుద్దీన్ కలిసి పోలీసులకు చిక్కకుండా బైక్ పై పెట్రోలింగ్ చేశారు. దీంతో విశ్వసనీయ సమాచారం మేరకు రాజేంద్రనగర్ ఎస్ఓటీ బృందం అక్కడ మాటు వేసి పట్టుకున్నారు. చిన్న చిన్న ప్యాకెట్స్ లో గంజాయి ప్యాకింగ్ చేసి హైదరాబాద్ లో విద్యార్థులకు విక్రయిస్తున్నట్లు సమాచారం. నిందితుల నుండి 30 కేజీల గంజాయి, ఆటో, బైక్ తో పాటు 2 మొబైల్ సీజ్ చేశారు.

**చెన్నై, గుజరాత్ డ్రీమ్ 11 టీమ్.. కెప్టెన్, వైస్ కెప్టెన్ టిప్స్!**

మరోవైపు వికారాబాద్ జిల్లా పరిగిలో గంజాయి కేసులో నలుగురిని పోలీసులు రిమాండ్ కు తరలించారు. సయ్యద్ ఉజెఫ్ అనే వ్యక్తి తన శత్రువు అయిన ముషారఫ్ జైలుకు పంపాలని ఉద్దేశంతో ముషారఫ్ కారులో 207 గ్రాముల గంజాయిని పెట్టి సయ్యద్ ఉజెఫ్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు కారు ఓనర్ ముషారఫ్ ను అదుపులో తీసుకుని విచారించారు. తనకు గంజాయితో ఎలాంటి సంబంధం లేదన్న ముషారఫ్ తెలిపారు. సీసీ కెమెరాలు కెమెరాల్లో కారు చుట్టుపక్కల తిరుగుతున్న దృశ్యాలను గమనించి అతన్ని అదుపులో విచారించారు పోలీసులు. తన స్నేహితుని తానే ఉద్దేశపూర్వకంగా గంజాయి పెట్టడం ఇరికిద్దామని ఆలోచనతో గంజాయి పెట్టినట్లు సయ్యద్ ముజేఫ్ పోలీసులు తెలిపారు. గంజాయి ఎక్కడి నుంచి తెచ్చాడనే విషయంపై విచారించడంతో అతనికి మరో ముగ్గురిని కూడా అదుపులో తీసుకొని ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

# కవిత అరెస్ట్, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్ మన జనప్రగతి మార్చి 26:- ప్రస్తుతం రాష్ట్రంలో కలకలం రేపుతోన్న ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కవితను అరెస్ట్ చేయలేదు... బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే అంటూ కాంగ్రెస్ దుష్ప్రచారం చేసిందనని కేటీఆర్ గుర్తు చేశారు. ఇవాళ పగపట్టి కవితను అరెస్ట్ చేశారన్న కేటీఆర్.. ఇద్దరు ముఖ్యమంత్రులను కూడా అరెస్ట్ చేశారన్నారు. ఇపుడు కాంగ్రెస్ ఏమంటుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయటం దురదృష్టకరమన్నారు. బీజేపీ, మోదీని ఆపాలంటే కేసీఆర్, మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్ లాంటి ప్రాంతీయ పార్టీల నేతలతోనే సాధ్యన్నారు.తెలంగాణలో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీనా.. బీజేపీనా అర్థం కావడం లేదన్నారు కేటీఆర్. చౌకీదార్ చోర్ అని రాహుల్ గాంధీ అంటే... రేవంత్ రెడ్డి మాత్రం మోదీని బడే భాయ్ అంటారని ఎద్దేవా చేశారు. నరేంద్ర మోదీ చోటా భాయ్ రేవంత్ రెడ్డి గుజరాత్ మోడల్‌ను పొగుడుతూ.. బీజేపీ పాట పాడుతున్నారు. ఈసారి కాంగ్రెస్ 40 ఎంపీ సీట్లు కూడా గెలవదంటూ విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీజేపీలోకి పోయే మొదటి నేత రేవంత్ రెడ్డే అంటూ ఆరోపించారు. జీవితాంతం కాంగ్రెస్‌లో ఉంటా అని రేవంత్ రెడ్డి ఎందుకు చెప్పడం లేదంటూ కేటీఆర్ ప్రశ్నించారు. "లంకెబిందెల కోసం అర్ధరాత్రి దొంగలు తిరగుతారని.. పేగులు మెడలో వేసుకుంటా అంటారు... ముఖ్యమంత్రివా, బోటి కొట్టేవారా..? జేబులో కత్తెర పెట్టుకొని తిరిగే వాళ్లు పక్కా జేబు దొంగలు. జేబులో కత్తెర ఉంటే ఏమైనా అయితే జాగ్రత్త. పనిచేయ చేతగాక ఫోన్ ట్యాపింగ్ అని లీకులు ఇస్తున్నారు. అధికారంలో ఉన్నారు.. తప్పు జరిగితే విచారణ చేసి చర్యలు తీసుకోండి, భయపడే వాళ్లు లేరు. దిల్లీకి కప్పం కట్టేందుకు 2500 కోట్లు సిద్ధం చేశారు. అంటూ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు.మరోవైపు.. జై శ్రీరాం అంటే ఎవరికీ అభ్యంతరం లేదని.. కానీ రాముడిని అడ్డం పెట్టుకొని రాజకీయం చేయడం భావ్యం కాదంటూ బీజేపీపై కేటీఆర్ మండిపడ్డారు. లిక్కర్ స్కాంలో అన్ని బయట పెడతామని కిషన్ రెడ్డి అన్న వ్యాఖ్యలపై స్పందించిన కేటీఆర్... కోర్టుకు ఇవ్వండి ఎవరు వద్దన్నారన్నారు. సికింద్రాబాద్‌లో విఫలమైన ఎంపీ కిషన్ రెడ్డి, ఎటు అధికారం ఉంటే అటు పోయే దానం నాగేందర్, వ్యక్తిత్వం ఉన్న సాయపడే గుణం ఉన్న పద్మారావు పోటీలో ఉన్నారని.. ఎవరికి ఓటు వేయాలో ప్రజలు నిర్ణయించుకోవాలని సూచించారు.దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. సంస్థలను అడ్డం పెట్టుకొని బీజేపీ శిఖండి రాజకీయాలకు పాల్పడుతోందన్నారు. కిషన్ రెడ్డిని ఓడగొట్టి నరేంద్ర మోదీకి స్పష్టమైన సందేశం పంపాలన్నారు. పార్టీలో సమస్యలు సహజమని.. కూర్చొని మాట్లాడి పరిష్కరించుకోవాలన్నారు. సికింద్రాబాద్‌లో పద్మారావు గెలుపుతో బీఆర్ఎస్ జైత్రయాత్ర మళ్లీ ప్రారంభం కావాలని కేటీఆర్ ఆకాంక్షించారు.

# మూడు పార్టీల కలయిక చారిత్రాత్మక అవసరం, త్రివేణి సంగమం.



విజయవాడ మన జనప్రగతి మార్చి 26:- టీడీపీ-జనసేన-బీజేపీ పొత్తులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి.. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో.. బీజేపీలో చేరారు వివిధ రంగాలు, వర్గాలకు చెందిన పలువురు వ్యక్తులు. వారికి పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించిన పురంధేశ్వరి.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. టీడీపీతో కలిసి వెళ్లాలని పార్టీ పెద్దలు నిర్ణయించారు.. మూడు పార్టీల కలయిక చారిత్రాత్మక అవసరం.. మూడు పార్టీల కలయిక త్రివేణి సంగమంగా అభివర్ణించారు. ఏపీలోని అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించాలని పార్టీ పెద్దలు నిర్ణయం తీసుకున్నారన్న ఆమె.. పొత్తులవల్ల పార్టీలో చాలా మంది ఆశావహు లకు నిరాశ ఎదురైంది. కానీ, రాష్ట్రంలోని ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా పొత్తులు తప్పదని పార్టీ హైకమాండ్ భావించిందన్నారు. వైసీపీ ప్రభుత్వం వ్యవస్థలను తమ చేతుల్లోకి తీసుకుందని విమర్శించారు పురంధేశ్వరి. భారీ ఎత్తున దొంగ ఓట్లు నమోదు చేయించారు. అప్పులు భారీ ఎత్తున చేసేసింది ఈ ప్రభుత్వం. సెక్రటేరీయేట్టును, మద్యాన్ని, గనులను, ప్రభుత్వ భవనాలను, భూములను తనఖా పెట్టేశారని.. సెక్రటేరీయేట్టును తాకట్టు పెట్టకూడదని రాజ్యాంగంలో ఏమైనా రాశారా? అని ఓ వైసీపీ నేత కామెంట్ చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులను తనఖా పెట్టే అధికారం ఈ ప్రభుత్వానికి ఎక్కడిది..? అంటూ మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వంలో అన్ని రంగాల్లోనూ అవినీతే అని ఆరోపించారు.. మహిళల పుస్తెలు తెగినా నాసిరకం మద్యం తాగిస్తామనే రీతిలోనే జగన్ వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారుఎస్సీ, నా ఎస్టీ, నా బీసీలనే సీఎం జగన్.. ఆ వర్గాలకు ఏం న్యాయం చేశారు? అని ప్రశ్నించారు పురంధేశ్వరి.. ఎస్సీ, బీసీ, ఎస్టీల నిధులు దారి మళ్లించారు. ఎస్సీ యువకుడిని హత్య చేసిన ఎమ్మెల్సీని సీఎం తన పక్కన కూర్చొబెట్టుకుంటున్నారు. ఎస్సీలకు జగన్ చేసిన న్యాయం ఇదేనా..? అని మండిపడ్డారు. ఏపీ అభివృద్ధికి బీజేపీ అంకితమై పని చేస్తుందని స్పష్టం చేశారు. వైసీపీ నిరంకుశ పాలన చూస్తున్నాం. సీఎం జగన్‌ను గద్దె దించాలంటే మూడు పార్టీల కూటమి.. త్రివేణి సంగమం అనివార్యం అన్నారు. బీజేపీ అభ్యర్థులనే కాదు.. కూటమి అభ్యర్థుల గెలుపు కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. మూడు పార్టీల జెండాలు వేరైనా.. అజెండా మాత్రం ఒక్కటే.. మూడు పార్టీల కూటమి ప్రభుత్వంలోకి వస్తేనే ఏపీలో రామరాజ్యం వస్తుందన్నారు బీజేపీ ఏపీ చీఫ్ దగ్గుబాటి పురంధేశ్వరి.

# నెల్లూరు బిడ్డ వేమిరెడ్డి మాత్రమే.. విజయసాయి రెడ్డి కాదు



నెల్లూరు మన జనప్రగతి మార్చి 26:- వైసీపీపై టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణా రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ఎంపీ, కీలక నేత విజయసాయి రెడ్డిపై విమర్శలు గుప్పించారు. విజయసాయి రెడ్డి బ్రోకర్, ఆర్థిక ఉగ్రవాది అని విరుచుకుపడ్డారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దోపిడీలో ముద్దాయి సాయిరెడ్డి.. అందుకే జైలుకి వెళ్లారని ఆరోపించారు. సాయిరెడ్డికి వ్యాపారాలు లేవంటే నెల్లూరు ప్రజలు నమ్మరు.. వారి చెవ్వుల్లో పువ్వులు లేవని వ్యాఖ్యానించారు. వేణుంబాక ఫౌండేషన్ 13 ఏళ్లలో రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు.. విజయసాయి రెడ్డి సేవ చేశానని చెప్పడం అబద్ధం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో సొంత నిధులు ఖర్చు చేసిన ఆధారాలు ఉన్నాయని ఆనం వెంకట రమణా రెడ్డి తెలిపారు. ఎంపీ ల్యాండ్స్ కింద సాయి రెడ్డి నెల్లూరు జిల్లాలో పదేళ్లలో రూపాయి అయినా ఖర్చు చేశారా అని ప్రశ్నించారు. నెల్లూరు బిడ్డ వేమిరెడ్డి మాత్రమే.. విజయసాయి రెడ్డి కాదన్నారాయన. వేమిరెడ్డి కులమతాలకు అతీతంగా విద్య, వైద్యం, తాగు నీరు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారని పేర్కొన్నారు. రూ. 2.16 కోట్లతో స్విమ్స్ ఆసుపత్రికి క్యాన్సర్ వైద్యం కోసం వాహనం కొనిచ్చాడు.. శ్రీశైలం ఆలయానికి రూ. 11 కోట్లతో బంగారు రథం బహుకరించిన సేవా మూర్తి వీపీఆర్ అని కొనియాడారు. చర్చి, మసీదు, ఆలయాలకు ఆర్థిక సహాయం చేస్తూ.. సేవా కార్యక్రమాలు చేస్తున్నారని పేర్కొన్నారు.అదాన్ డిస్టలిరీస్ కంపెనీకి జగన్ లాబీ చేయలేదా అని ఆనం వెంకట రమణా రెడ్డి మండిపడ్డారు. సాయి రెడ్డి మద్యం కంపెనీతో ఎందరో తాళి బొట్లు తెగాయి.. నవంబర్ 2022లో శరత్ చంద్రా రెడ్డిని ఇరికించిన మాట వాస్తవం కాదా అని పేర్కొన్నారు. సాయి రెడ్డి దొంగ అని ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఛార్టర్డ్ అకౌంట్స్ వాళ్లే చెప్పారు.. సాయిరెడ్డి ఛార్టర్డ్ అకౌంట్ గా ఉండేందుకు అర్హుడు కాదనివాళ్లే తేల్చి చెప్పారన్నారు. బ్రెజిల్ అధ్యక్షుడుకి ఎందుకు శుభాకాంక్షలు పెట్టావు.. అక్కడ సాయిరెడ్డికి సంబంధాలు ఉన్నాయి కాబట్టి అని తెలిపారు. విశాఖ పోర్టుకు వచ్చిన కంటైనర్ ను కమ్మ సామాజిక వర్గానికి అంటగట్టారు.. జగన్ తో జైల్లో ఉన్న వాళ్లు అందరు నెల్లూరు వాళ్లేనని ఆనం వెంకట రమణా రెడ్డి పేర్కొన్నారు.

# బొజ్జలపై మధుసూదన్ రెడ్డి ఫైర్.. కేసు పెట్టాలి..



శ్రీకాళహస్తి మన జనప్రగతి మార్చి 26:- శ్రీకాళహస్తి టీడీపీ ఇంఛార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డిపై ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు.. వాలంటీర్లను ఉగ్రవాదులతో పోల్చడం సరికాదని హితవుపలికారు. కరోనా సమయంలో ప్రజలను ఆదుకున్నది వాలంటీర్ వ్యవస్థ కదా? అని ప్రశ్నించారు. వాలంటీర్లను అవమానించడం సరికాదు.. కరోనా సమయంలో విదేశాలలో ఉన్నవారి తల్లిదండ్రులకు సహాయపడింది వాలంటీర్ వ్యవస్థ అన్నారు. బొజ్జల సుధీర్ రెడ్డిపై వాలంటీర్లు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయాలని సూచించారు. కరోనా సమయంలో టీడీపీ జన్మ భూమి కమిటీలు ఏమైయ్యాయని నిలదీశారు. బొజ్జల సుధీర్ రెడ్డి ఓ ఎర్రచందనం స్మగ్లర్ అంటూ సంచలన ఆరోపణలు గుప్పించారు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి.. కాగా, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న వలంటీర్లపై శ్రీకాళహస్తి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి దారుణ వ్యాఖ్యలు చేశారంటూ విరుచుకుపడుతున్నారు వైసీపీ నేతలు.. కరోనా వంటి విపత్కర సమయంలో ధైర్యంగా సేవలు అందించారన్న విషయాన్ని మర్చిపోయి.. వారిని జిహాదీ తీవ్రవాదులు, టెర్రరిస్టులతో పోల్చడం ఏంటి అంటున్నారు.. మరోవైపు.. బొజ్జల సుధీర్‌రెడ్డి వ్యాఖ్యలపై కొన్ని ప్రాంతాల్లో వాలంటీర్లు భగ్గుమన్నారు.. తమకు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.అయితే, ప్రభుత్వ నియమ నిబంధనలు, ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన వాలంటీర్లపై శ్రీ కాళహస్తి టీడీపీ అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారిన నేపథ్యంలో.. బొజ్జల సుధీర్ రెడ్డి వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని కింజారపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఇక, అధికారంలోకి వచ్చిన వెంటనే వాలంటీర్లను కొనసాగించడంతో పాటు వారికి మెరుగైన సదుపాయాలు, జీతభత్యాలు కల్పిస్తామని గతంలోనే తమ పార్టీ అధినేత చంద్రబాబు ప్రకటించారని గుర్తించారు. కానీ, ప్రజా ప్రయోజన కార్యక్రమాలను గాలికి వదిలేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొంటూ అరాచకం చేస్తున్న వాలంటీర్లను మాత్రం సమర్థించేది లేదన్నారు. ఇప్పటికే ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి.. చట్ట వ్యతిరేకత కార్యక్రమాల్లో పాల్గొన్న 200 మందికి పైగా వాలంటీర్లు సస్పెండ్ అయ్యారని పేర్కొన్నర ఆయన.. వారిపై క్రిమినల్ కేసులు పెట్టారు.. వారి భవిష్యత్‌ను వారే పాడు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసిన విషయం విదితమే..

# అన్నదాతల చెంతకు గులాబీ బాస్



హైదరాబాద్ మన జనప్రగతి మార్చి 26:- ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. లక్షల ఎకరాల్లో పంటలకు నష్ట వాటిల్లింది. అయితే.. ఈ నేపథ్యంలోనే రంగంలోకి గులాబి బాస్ దిగనున్నారు. ఈ విషయాన్ని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నదాతల చెంతకు కేసీఆర్ రానున్నారని, ఎండిన పంటలను కేసీఆర్ పరిశీలించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా భువనగిరి, ఆలేరులో కేసీఆర్ పర్యటిస్తారని ఆయన తెలిపారు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగిన పంట నష్టం వివరాలను స్వయంగా తెలుసుకునేందుకు నేరుగా కేసీఆర్ రానున్నట్లు ఆయన వెల్లడించారు. ఏప్రిల్ మొదటి వారం తరువాత కేసీఆర్ క్షేత్ర స్థాయిలో పంటల పరిశీలిస్తారని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలోనే రూట్ మ్యాప్ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి రెడీ చేస్తున్నట్లు తెలిపారు. నల్లగొండ మండలం ముషంపల్లితో పాటు ఆలేరు నియోజకవర్గ పరిధిలో పర్యటించాలని పార్టీ నిర్ణయించిందన్నారు. గడిచిన పది సంవత్సరాలలో ఎండిపోని పంట పొలాలు, ఇప్పుడే ఎందుకు ఎండిపోయాయో కేసీఆర్ అరా తీసినట్లు, అత్యధికంగా బోర్లు వేసి నష్ట పోయిన నల్లగొండ మండలం ముషంపల్లి గ్రామం నుంచే ఈ పరిశీలన మొదలు పెట్టే విధంగా కార్యక్రమం రూపొందిస్తుంది బీఆర్ఎస్.

# అధిష్టానం ఆదేశిస్తే అక్కడి నుంచి పోటీ చేస్తా



విజయవాడ మన జనప్రగతి మార్చి 26:- విజయవాడ వెస్ట్ నుంచి తాను పోటీ చేయడం ఇంకా ఖరారు కాలేదని కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి తెలిపారు. ఆ విషయం తాను మీడియాలో చూసినట్లు చెప్పారు. ఒకవేళ అధిష్టానం అవకాశమిస్తే.. విజయవాడ వెస్ట్ నుంచి పోటీ చేస్తానని అన్నారు. నేడు సాయంత్రం కల్లా ఏపీ బీజేపీ అసెంబ్లీ అభ్యర్థుల లిస్ట్ ఫైనల్ అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. పార్టీలో ఎవ్వరికీ ఎలాంటి అసంతృప్తి లేదని ఆయన స్పష్టం చేశారు. విజయవాడలో ఏపీ బీజేపీ పదాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బీజేపీ నేతలు జీవీఎల్, సోము వీర్రాజు, సత్యకుమార్, విష్ణువర్ధన్ రెడ్డి హాజరుకాలేదు. అభ్యర్థుల ఎంపిక బీజేపీలోని పాత, కొత్త నేతల మధ్య చిచ్చుపెట్టినట్లు తెలుస్తోంది. అందుకే వారు మీటింగ్ కు డుమ్మా కొట్టినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. వ్యక్తిగత కారణాల వల్లే కొందరు హాజరు కాలేదు. ఎన్నికల షెడ్యూల్ కూడా వచ్చేసిన నేపథ్యంలో.. ఇప్పటికే పార్లమెంట్ అభ్యర్థులను ప్రకటించిన ఏపీ బీజేపీ.. ఇక, ఇప్పుడు అసెంబ్లీ అభ్యర్థులపై ఫోకస్ పెట్టింది.. అందులో భాగంగా నేడు ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి అధ్యక్షతన విజయవాడలో బీజేపీ పదాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిద్ధార్థనాథ్ సింగ్ హాజరై.. పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ఏపీలో పోటీ చేసే అసెంబ్లీ స్థానాలు, అభ్యర్థులపై బీజేపీ రాష్ట్రనేతలు చర్చించారు.

# వాహనంలో అనుమానంగా 2 బ్యాగులు

## రూ.కోట్లలో విలువ చేసే బంగారు స్వాధీనం



గోరంట్ల మన జనప్రగతి మార్చి 26:- ఏపీలో ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ అధికారులు సోదాలను ముమ్మరం చేశారు. ఎన్నికల సంఘం నియమించిన బృందాలు ఓ వైపు.. పోలీసులు మరోవైపు తనిఖీలను కట్టుదిట్టం చేశారు. రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థుల కాన్వాయిలతో పాటుగా సాధారణ వాహనాలను సైతం తనిఖీలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సరైన ధ్రువపత్రాలు లేకుండా తీసుకెళు న్న నగదు, ఆభరణాలు ఇతర వస్తువులను సీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే శ్రీ సత్యసాయి జిల్లా చిలమత్తూరు మండలం కొడికొండ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారు. 44వ జాతీయ రహదారిపై పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లోనే భారీగా బంగారు ఆభరణాలు, వజ్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఓ వాహనంలో బెంగళూరు నుంచి హైదరాబాద్ తరలిస్తున్న బంగారు ఆభరణాలు, వజ్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇక పోలీసులు స్వాధీనం చేసుకున్న ఆభరణాలు, వజ్రాల విలువ రూ. కోట్లల్లోనే ఉండొచ్చని అంచనా. అనంతరం వజ్రాలు, అభరణాల బాక్సులను చిలమత్తూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలు, వజ్రాలు ఓ గోల్డ్ కంపెనీకి చెందినవిగా పోలీసులు గుర్తించారు. అయితే బంగారం, వజ్రాలకు సంబంధించిన బిల్లులు ఉన్నా .. పోలీసులు అనవసరంగా ఆపారని ఆ సంస్థ ప్రతినిధులు చెప్తున్నారు. అయితే బిల్లులు అన్నీ సక్రమంగా ఉన్నాయా లేదా అనేది చెక్ చేసి..నిర్ధారించుకుని పంపుతామని పోలీస్ అధికారులు చెబుతున్నారు,ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో ఏపీలో ఎన్నికల కోడ్ అమలవుతోంది. కోడ్ అమల్లో ఉన్న సమయంలో పెద్దమొత్తంలో నగదు, నగలు తీసుకెళ్లడం ఇబ్బందికరం. సరైన పత్రాలు ఉంటేనే నగదు, నగలు తీసుకెళ్లాలని అధికారులు చెబుతున్నారు. అలాగే యాభై వేలకు మించి నగదు తీసుకెళ్లాలంటే తప్పనిసరిగా ఆ నగదుకు సంబంధించిన పత్రాలు ఉండాలని సూచిస్తున్నారు. వీలైనంత వరకూ భారీ మొత్తంలో నగదు వెంట తీసుకెళ్లకపోవటమే మంచిదని సూచిస్తున్నారు. ఇక ఏపీలో ఎన్నికలకు ఏప్రిల్ 18న నోటిఫికేషన్ విడుదల కానుంది. మే 13న ఎన్నికలు జరగనుండగా.. జూన్ నాలుగో తేదీ ఫలితాలు వెల్లడి చేస్తారు.

# కచ్చితంగా మెదక్ గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగురుతుంది



సంగారెడ్డి మన జనప్రగతి మార్చి 26:- కచ్చితంగా మెదక్ గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగురుతుందని హరీష్ రావు అన్నారు. మంగళవారం ఆయన సంగారెడ్డిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో మెదక్ నుంచి పోటీ చేద్దామని సర్వేలు చేసుకుని %దీ=ూ% గెలుస్తుందని తెలిసి వెళ్లిపోయారని ఆయన పేర్కొన్నారు. బీజేపీ నుంచి ఎంపీగా పోటీ చేస్తున్న అభ్యర్థి రఘునందన్ పనిమంతుడు అయితే దుబ్బాకలో గెలిచేవాడు కదా అని ఆయన సెటైర్లు వేశారు. ముస్లింలకు కాంగ్రెస్ కేబినెట్‌లో మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలు అర్థం అవుతున్నాయని, 6 గ్యారెంటీలు వంద రోజుల్లో చేస్తామని కాంగ్రెస్ పార్టీ మాట మార్చిందన్నారు హరీష్ రావు. అంతేకాకుండా..'డిసెంబర్ 9నాడు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటివరకు చేయలేదు. మాట తప్పడం కాంగ్రెస్ కి అలవాటు..ఏ ముఖం పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ ఓటు అడుగుతుంది. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతే కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోదు. ఢిల్లీలో కాంగ్రెస్ రాదని సీఎం రేవంత్ రెడ్డే చెప్పారు. బడే భాయి చోట భాయి అంటూ బీజేపీ వాళ్ళతో చేతులు కలిపారు రేవంత్. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 180 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. 38 మంది ఆటో కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు. బీజేపీ 157 మెడికలు పెడితే ఒక్క మెడికల్ కాలేజీ తెలంగాణకి ఇవ్వలేదు. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు కలిసి తెలంగాణకి అన్యాయం చేశాయి. బీఆర్ఎస్ గెలవాలి%ా%.తెలంగాణ నిలవాలి అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్దాం' అని ఆయన వ్యాఖ్యానించారు.

# వందల కోట్ల సంక్షేమం, అభివృద్ధి వైసీపీ హయాంలోనే సాధ్యమైంది

## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, మన జనప్రగతి: మార్చి 26:- వందల కోట్ల సంక్షేమం, అభివృద్ధి వైసీపీ హయాంలోనే సాధ్యమైందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక 29 వ వార్డులో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శేగిరెడ్డి గంగిరెడ్డి నాయకత్వంలో స్థానిక కౌన్సిలర్ మోతుకూరు జయలక్ష్మి, మోతుకూరు బాలకృష్ణ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి, తనయుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి వార్డు ముఖ్య నాయకులు ఘన స్వాగతం పలికారు. వైసీపీ పాలనలో సంక్షేమం, అభివృద్ధి జరిగి వుంటేనే రానున్న సార్వత్రిక ఎన్నికలలో తిరిగి తనకు ఎమ్మెల్యే గా, ఎంపీగా అవినాష్ రెడ్డికి, సీఎంగా జగన్ మోహన్ రెడ్డి కి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి తిరిగి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, ఆప్కాబ్ ఛైర్మన్ మల్లెల ఝాన్సీ, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు రెడ్డి, జడ్పీటీసీ జేష్టాదీ శారద, వైసీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి లక్కిరెడ్డి పవన్ రెడ్డి, స్థానిక నాయకులు శేగిరెడ్డి గంగాధర్ రెడ్డి, కోనేటి రామసుబ్బయ్య, గుద్దేటి భార్గవ్, కోనేటి రామసుబ్బయ్య, శ్రీనివాసులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అనకాపల్లి ఎంపీ సీటుకు వైసీపీ అభ్యర్థి ప్రకటన

## తండ్రీ కూతురికి బంపరాఫర్



అనకాపల్లి మన జనప్రగతి మార్చి 26:- సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి వైసీపీ అభ్యర్థుల జాబితాను పూర్తి చేసింది. ఇప్పటికే 175 అసెంబ్లీ, 24 ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన వైసీపీ.. తాజాగా పెండింగ్‌లో ఉన్న అనకాపల్లి ఎంపీ సీటుకు సైతం అభ్యర్థిని ప్రకటించింది. అనకాపల్లి లోక్‌సభ స్థానానికి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పేరును వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఖరారు చేశారు. ఈ మేరకు అధికారికంగా ప్రకటించారు. బూడి ముత్యాలనాయుడు ప్రస్తుతం మాడుగుల సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. మాడుగుల అసెంబ్లీకి బూడి ముత్యాలనాయుడు కుమార్తె అనురాధను వైసీపీ అధిష్ఠానం ఇంచార్జిగా నియమించింది. అనకాపల్లి ఎంపీగా కొప్పుల వెలమ సామాజిక వర్గానికి చెందిన బూడి ముత్యాలనాయుడును బరిలోకి దింపుతోంది. మరోవైపు అనకాపల్లి ఎంపీ సీటుకు ఎన్డీయే కూటమి తరుపున సీఎం రమేష్ పోటీ చేస్తున్నారు. బీజేపీ తరుపున సీఎం రమేష్ బరిలో నిలవనున్నారు. వైఎస్ఆర్ జిల్లాకు చెందిన సీఎం రమేష్.. గతంలో టీడీపీ నుంచి రాజ్యసభకు ఎంపికయ్యారు. అనంతరం బీజేపీలో చేరారు. తాజాగా ఆయనను అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా బీజేపీ అధిష్టానం బరిలో నిలిపింది. ఈ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా బరిలోకి దిగుతున్నాయి. పొత్తులో భాగంగా బీజేపీకి ఆరు ఎంపీ, 10 ఎమ్మెల్యే సీట్లు కేటాయించారు. అందులో అనకాపల్లి ఎంపీ సీటు కూడా బీజేపీ కోటాలోకి వెళ్లింది. ప్రస్తుతం అనకాపల్లి ఎంపీగా వైసీపీ నేత సత్యవతి కొనసాగుతున్నారు. అయితే మరోసారి ఆమెను అనకాపల్లి ఎంపీగా పోటీ చేయించేందుకు వైసీపీ అధిష్టానం ఆసక్తి చూపించలేదు. దీంతో కొప్పుల వెలమ సామాజికవర్గానికి చెందిన బూడి ముత్యాల నాయుడుకు అవకాశం ఇచ్చారు. దీంతో 175 అసెంబ్లీ, 25 ఎంపీ స్థానాలకు వైసీపీ అభ్యర్థుల ప్రకటనను పూర్తి చేసింది. అభ్యర్థుల ఎంపిక పూర్తి కావటంతో సీఎం జగన్ రేపటి నుంచి (మార్చి 27 ) మేమంతా సిద్ధం పేరుతో బస్సుయాత్రకు కూడా రెడీ అయ్యారు.

# తూతూ మంత్రంగా సాగిన విచారణ

## పిడి కి వంత పాడుతున్న ఆర్జెడి కామనురు శ్రీనివాసులు రెడ్డి




కడప మన జనప్రగతి మార్చి 26:- జిల్లాలో అంగన్వాడి కార్యకర్తల నుంచి 3000 రూపాయలు డబ్బులు తీసుకున్నారు అనే విషయమై 26-3-2024 తేదీన రీజినల్ జాయింట్ డైరెక్టర్ విచారణ చేయడం జరిగింది. అయితే ఈ విచారణలో అంగన్వాడీ కార్యకర్తలను భాగం చేయకుండా తూతూ మంత్రంగా విచారణ జరగడం జరిగింది. ఆర్ జెడి కడప పిడి వత్తాసు పలుకుతూ, నేను ఈ డిపార్ట్మెంట్ కాదని చెబుతూ, నాకు ఈ విషయాలన్నీ తెలియదని తెలుసుకుంటానని చెబుతూ, ఎటువంటి సమాచారం లేకపోకుండా, మాకు ఇవ్వకుండా తూతూ మంత్రంగా, అవినీతిపైన ఎటువంటి సమాచారాన్ని కూడా ఇవ్వకుండా, కేవలం పర్చేస్ ( కొనుగోలు) కమిటీ అనేటువంటి పేరుతో విచారణను తప్పుదోవ పట్టించే ప్రయత్నం గౌర ఆర్ జె డి చేయడం దుర్మార్గమైనది. పర్చేజ్ కమిటీ ద్వారా వస్తువులను కొన్ని మాట వాస్తవం అయితే, పర్చేజ్ కమిటీ ఎప్పుడు జరిగింది. అనే అంశం ఎక్కడ కూడా ఆర్జెడి గారు చెప్పలేదు. పర్చేజ్ కమిటీలో 174 వస్తువులు ఉంటాయి. అయితే ఈ 174 వస్తువులలో అంగన్వాడి వర్కర్లు ఏ ఏ వస్తువులు కొనుగోలుకు మక్కువ చూపారు తెలపకుండా, సిడిపిఓలు ఏ ఒక్క అంగన్వాడి వర్కర్ ను సంప్రదించకుండా, అంగన్వాడీ కేంద్రానికి ఉపయోగపడే వస్తువులు కాకుండా, ఏకపక్షంగా వస్తువులను కొనుగోలు చేయడం జరిగింది. ఈ వస్తువులను పర్చేజ్ కమిటీ కొనుగోలు చేయమని చెప్పినప్పటికీ, ఈ వస్తువుల కొనుగోలుకు సంబంధించిన నిధులు మొత్తం కూడా పిడి గారి ఆధ్వర్యంలోనే ఉంటాయి. పిడి అంగన్వాడీ కార్యకర్తల అకౌంట్లో ఎందుకు అమౌంట్ వేసినట్లు స్పష్టంగా తెలియజేయాలని ఆర్జెడి ని అడిగితే నేను ఈ డిపార్ట్మెంట్కు కొత్త అని చెబుతూ , నాకు ఈ విషయాలు ఏమీ తెలియని చెబుతూ కడప జిల్లా పిడి శ్రీ లక్ష్మీ కాపాడడం వెనక ఆర్జెడి బయట పెట్టాలి. జరిగిన విచారణ మొత్తం కూడా పిడి కి అనుకూలంగానే జరిగింది. దీన్ని బట్టి చూస్తే ఆర్ జె డి కూడా పిడి ని కాపాడడం కోసమే తూతూ మంత్రంగా విచారణ జరిపినట్లు స్పష్టంగా అర్థం అవుతుంది. తక్షణం కడప జిల్లా పీడిని ప్రభుత్వానికి సరెండర్ చేసి ఆర్జేడి చేసిన విచారణ పరిగణలోకి తీసుకోకుండా జుడీసీఎల్ ఎంక్వయిరీ జరిగితే గాని నిజాలు బయటపడమని ఈ సందర్భంగా తెలియజేశారు

# ప్రచార కార్యకలాపాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు



కడప మన జనప్రగతి మార్చి 26 : – ఎన్నికల ప్రచార కార్యకలాపాలు చేపట్టాలనుకున్న రాజకీయ పార్టీల ప్రతినిధులు.. కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు ముందస్తు అనుమతి పొందాల్సి ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు.మంగళవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో సాధారణ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై జేసీ గణేష్ కుమార్, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్వో గంగాధర్ గౌడ్ లతో కలిసి.. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచార కార్యక్రమాలు నిర్వహించుకోదలిచే రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పనిసరిగా సంబందిత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల వద్ద అనుమతి పొందాలన్నారు. అనుమతి లేకుండా ప్రచార కార్యకలాపాలు నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు. నాయకుల ర్యాలీలు, స్టార్ క్యాంపెయిన్, రోడ్ షో లాంటి కార్యక్రమాల కోసం 48 గంటల ముందే అనుమతి తీసుకోవాలన్నారు. డోర్ టూ డోర్ ప్రచారానికి కూడా పర్మిషన్ తప్పక తీసుకోవాలన్నారు. ఇప్పటికే.. మెడల్ కోడ్ కాండక్ట్ (ఎం.సి.సి.) పై రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులకు, ప్రజలకు మీడియా ద్వారా అవగాహన కల్పించడం జరిగిందనన్నారు. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను సంసిద్ధం చేశామని, జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా జిల్లా వ్యాప్తంగా మడల్ కోడ్ ఉల్లంఘన చర్యలపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టడం జరుగుతోందన్నారు. సువిధ సర్వీసు ద్వారా మంగళవారం నాటికి 271 అనుమతుల కోసం దరఖాస్తులు రాగా.. అందులో 165 దరఖాస్తులకు అనుమతులు ఇవ్వడం జరిగిందని, పలు కారణాల వల్ల 65 పెండింగులో ఉంచగా, 45 రిజెక్ట్ చేయడం జరిగిందన్నారు. ఓటర్ల జాబితాను సంబంధించి.. ఎన్నికల వరకు కూడా ఫార్మ్-6 అభ్యర్థనలు స్వీకరించడం జరుగుతుం దన్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా కేవలం ప్రభుత్వ ఉద్యోగులు, హెచ్.ఆర్. పాలసీ నియామక ఉద్యోగులకు మాత్రమే విధులు కేటాయించడం జరిగిందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం అభ్యర్థులు ప్రచార నిమిత్తం వినియోగించే బ్యానర్లు, జెండాలు, టోపీలు, వివిధ మాధ్యమాల ద్వారా ప్రచారం నిర్వహించే అడ్వర్టైజ్మెంట్స్ లకు సంబంధించిన రేటింగ్ కార్డు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. పార్టీ అభ్యర్థులు పర్మిషన్ తీసుకున్న ప్రకారమే ఖర్చు చేయాలన్నారు. పార్టీల అభ్యర్థులు సభలు, సమావేశాలు నిర్వహించాలనుకుంటే 48 గంటల ముందే అనుమతులు తీసుకొని సభలు నిర్వహించుకోవాలన్నారు. యంసిసి, ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో వ్యూయింగ్ టీం, తదితర టీములు జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షిస్తున్నాయన్నారు. జిల్లాలో ఎక్కడైనా అధికారులు కానీ, పార్టీల ప్రతినిధులు కానీ ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్నట్లు మీ దృష్టికి వస్తే సి.విజిల్ యాప్ ద్వారా, లేదా కమాండ్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1950 లేదా కాల్ చేసి తెలిపితే వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. యంసిసి, ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో వీవింగ్ టీం, తదితర టీముల సభ్యులందరూ ఎన్నికలలో నిష్పక్షపాతంగా విధులు నిర్వహించేలా సూచనలిస్తున్నామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.హరి ప్రసాద్ (తెదేపా), కానుగ దానం (బీఎస్పీ), జి. లక్ష్మణ్ రావు (బిజెపి), ప్రసాద్ గౌడ్ (కాంగ్రెస్), ఎం. మల్లికార్జున (వైఎస్ఆర్ సిపి), డా.బి శ్రీనివాసులు (ఆప్) జి.చంద్రశేఖర్ (సీపీఐఎం) తదితరులతో పాటు.. ఎన్నికల నోడల్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మేమంతా సిద్ధం సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



ప్రొద్దుటూరు మన జనప్రగతి మార్చి 26:– నేడు ప్రొద్దుటూరులో సీఎం జగన్ మోహన్ రెడ్డి తొలి ఎన్నికల సభ మేమంతా సిద్ధం సభ జరగనున్న నేపథ్యంలో స్థానిక సభా ప్రాంగణానికి మంగళవారం విచ్చేసిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పరిశీలించారు. ఈ సభకు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డితో పాటు జిల్లా నేతలు, దాదాపు ఒకటిన్నర లక్ష మంది హాజరవుతారని ఎంపి తెలిపారు. వైయస్ అవినాష్ రెడ్డికి సభ ఏర్పాట్లను గురించి ప్రొద్దుటూరు వైఎస్ఆర్సిపి నాయకులు రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాజుపాలెం, ప్రొద్దుటూరు మండల కన్వీనర్లు రాజారాం రెడ్డి, ఓబుల్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ కల్లూరు నాగేంద్ర రెడ్డి, గోపవరం సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి వివరించారు.

# ముందస్తు ప్రణాళికతో.. వేసవి ఎద్దడిని అధిగమిద్దాం

## జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు



కడప మన జనప్రగతి మార్చి 26 :– ముందస్తు చర్యలు చేపట్టి తాగునీటి కొరత, వడదెబ్బ వంటి వేసవి సమస్యలను అధిగమించాలని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో "తాగునీటి కొరత, వేసవి వడగాల్పులు, వడదెబ్బ, ముందస్తు జాగ్రత్త చర్యలు" పై.. జేసీ గణేష్ కుమార్, నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్వో గంగాధర్ గౌడ్ లతో కలిసి.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు మాట్లాడుతూ... ఈ ఏడాది ముందస్తుగానే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో దీనిపై ప్రజలు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రెండు నెలల పాటు.. ఇదే పరిస్థితి వుండే అవకాశాలు ఉన్నందున ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున.. ప్రజలకు తాగునీటి వసతి, ఆరోగ్య సంరక్షణ సహాయ సహకారంతో ముందుకు వచ్చే స్వచ్చంద సంస్థలు ఎక్కడా కూడా రాజకీయ పార్టీల ప్రమేయాన్ని అనుమతించకూడదన్నారు. రాజకీయ నాయకులతో ప్రారంభోత్సవాలు చేయడం, పార్టీ గుర్తులను ఉపయోగించడం కోడ్ ను ఉల్లంఘించినట్లే అన్నారు. అన్ని మండలాల్లో ఎక్కడా కూడా తాగునీటి కొరత లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు పంచాయతీ కార్యదర్శులు స్థానిక ఏ.ఎన్. ఎం.లతో సమన్వయం చేసుకుని.. వడగాల్పులపై ప్రజలకు అవగాహన కల్పించేలా, అలాగే తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామీణ ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతంలో షెడ్లు, మంచినీటి సౌకర్యం కల్పించడంతో పాటు తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని.. డ్వామా అధికారులను ఆదేశించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఆయా అంగన్వాడీ వేసవి వడగాల్పుల పై సిడిపిఓ, సూపర్వైజర్లు, అంగన్వాడి వర్కర్ల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో.. చిన్నపిల్లలు, గర్భిణీల సౌలభ్యం కోసం ముందస్తుగా.. ఓ.ఆర్.ఎస్., సంబందిత ద్రావకాలను సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ సుధాకర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.నాగరాజు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్.ఈ. వీరన్న, ఇరిగేషన్ అధికారులు, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్డబ్ల్యుఎస్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో లేని వ్యక్తిని ప్రజలు స్వాగతిస్తారా

## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు మన జనప్రగతి మార్చి 26:– ప్రజలకు అందుబాటులో లేని వ్యక్తి ని ప్రజలు స్వాగతిస్తారా అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక 29వ వార్డులో ఎన్నికల ప్రచారం అనంతరం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 2014-19 మధ్య అధికార పార్టీ ఇంచార్గా వరదరాజుల రెడ్డి ఏమి అభివృద్ధి చేశారో తెలపాల న్నారు. అదే విధంగా 2019కి2023 మధ్య కాలంలో ప్రజలకు అందుబాటు లో లేకుండా, కేవలం ఎన్నికల ముందు వచ్చిన వ్యక్తికి ప్రజలు ఓట్లు వేస్తారా అని ప్రశ్నించారు. వరదరాజులరెడ్డి గత టిడిపి పాలనలో చేసిన అభివృద్ధి ఏమిటో తెలిపి ఓట్లడగాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రంలో ఎంపిక చేసిన మున్సిపాలిటీలకు ఇచ్చిన అమృత్ పథకాన్ని గత టిడిపి పాలనలో చంద్రబాబు, స్థానిక నాయకులు అటకెక్కించారని, దానిని కేవలం వైసీపీ హయాంలో పూర్తి చేశామని వివరించారు. ప్రజలు కూడా అభివృద్ధి చేసిన నాయకున్నే గెలిపించాలని కోరారు. కేవలం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రమే ప్రొద్దుటూరు ను అభివృద్ధి చేశారని వివరించారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం ప్రారంభం



అన్నమయ్య జిల్లా మన జనప్రగతి బ్యూరో మార్చి 26:– అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో 3 వ సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల కోసం మ్యాక్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, హైదరాబాద్ సంస్థ వారి ఆధ్వర్యంలో క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ శిక్షణ తరగతులు ప్రారంభించారు .ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా సంస్థనుంచి కోటేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో అర్థమెటిక్ మరియు ఆప్టిట్యూడ్ ప్రశ్నలకు తక్కువ సమయంలో మ్యాగ్జిమం లాజిక్ మరియు మినిమం మ్యాథమెటిక్స్ వంటి ప్రయత్నం ద్వారా సాధన చేయాలని సాధారణ స్థాయి విద్యార్థులకు కూడా ఈ శిక్షణ తరగతులు ద్వారా ఉద్యోగ సాధన సులభమవుతుందని తెలియజేశారు.

శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాల నుండి ప్రస్తుతం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు విప్రో మరియు టిసిఎస్ వంటి బహుళజాతి సంస్థలకు ఎంపికయ్యారని కావున మిగిలిన విద్యార్థినీ విద్యార్థులు ఈ శిక్షణా తరగతుల అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రాంగణ ఎంపికలకు సిద్ధం కావాలని సూచించారు. ప్రస్తుత సాఫ్ట్వేర్ రంగంలో అపారమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని రీజనింగ్, అర్థమెటిక్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగు పరుచుకుని ఈ చివరి సంవత్సరంలోనే ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు .క్రమశిక్షణ మరియు అంకితభావంతో కృషి చేస్తే అనుకున్న లక్ష్యాన్ని సులువుగా చేరుకోగలరని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ అంశాలపై ఉన్న సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.బాలాజీ ,ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి కొత్తపల్లి ఇంతియాజ్, వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరుకు టిడిపి ప్రభుత్వం చేసిందేమిటో తెలపాలి



ప్రొద్దుటూరు, మన జనప్రగతి మార్చి 26:– ప్రొద్దుటూరు కు టిడిపి ప్రభుత్వం చేసిందేమిటో తెలపాలని మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం స్థానిక 29వ వార్డులో ఎన్నికల ప్రచారం అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి ప్రొద్దుటూరు అభివృద్ధి గురించి ప్రస్తావించారని, రాష్ట్ర ప్రభుత్వం నిధులతో మార్కెట్ ను 53 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్నామని, నిర్మాణ వ్యయం స్థలాన్ని, డిజైన్ ను బట్టి అంచనా వేస్తారని తెలిపారు. 3 అడుగుల కాంక్రీటు వేస్తే అవినీతి జరిగినట్లా అని ప్రశ్నించారు. శివాలయం, కె కె స్ట్రీట్ వైపు రూములు వస్తాయని, వాటి ద్వారా ఆదాయం వస్తుందని వివరించారు. కుందూ పెన్నా వరద కాలువను వరదరాజులరెడ్డి ఎందుకు పూర్తి చేయలేదో తెలపాలన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధికి చేసిందేమిటో తెలపాలన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గం కేవలం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హయాంలోనే జరిగిందని గుర్తు చేశారు.

# అధికారంలోకి వస్తే ఐదు బ్రహ్మాస్త్రాలను అమలు చేస్తాం

## కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి



పులివెందుల మన జనప్రగతి మార్చి 26:-కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలువర్చనున్న ఐదు బ్రహ్మాస్త్రాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ వేలూరు శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పంపి అన్న రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు , రాష్ట్రంలోని వైఎస్ షర్మిలమ్మ ఆజ్ఞానుసారం ఐదు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ఈ ఐదు అంశాల్లో ముఖ్యంగా మొదటిది ఇందిరమ్మ ఆసరా అని ఈ పథకాన్ని దేశంలోని ప్రతి పేద మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయలను జమ చేయనుందని చెప్పారు. పెరిగిన నిత్యవసర సరుకుల ధరలు, పెట్రోల్, డీజిల్, వంటి వాటిని దృష్ట్యాలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అదే విధంగా దేశానికి వెన్నెముకగా ఉన్నటువంటి రైతులకు వారు పండించిన పంటకి అదనంగా 50 శాతం మద్దతు ధర వచ్చే విధంగా చట్టం తీసుకువస్తామని, రైతులకు రుణమాఫీ చేసే విధంగా ఒక కమిషన్ వేస్తామని, రైతులు వ్యవసాయానికి కొనుగోలు చేసే పరికరాలపై జీఎస్టీ ని పూర్తిగా తీసివేస్తామని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా రైతులకు సంబంధించి ఇవన్నీ అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. దేశంలో నిరుద్యోగులు పెరగడంతో దేశంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖలో 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉండటంతో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వాటిని భర్తీ చేస్తామన్నారు. దీని ద్వారా చదువుకునే యువత అంతా కూడా కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆయన కోరారు. అదేవిధంగా మీడ్డే మీల్స్ అంగన్వాడి ఆయాలకు వారి జీతాలను రెట్టింపు చేస్తామని పేర్కొన్నారు.దేశంలో ఉండేటువంటి కార్మికులకు రక్షణ కల్పించే విధంగా ఆరోగ్య బీమా తదితర వాటిని ఇచ్చేందుకు కాంగ్రెస్ ముందుందని ఆయన అన్నారు. ఈ ఐదు బ్రహ్మాస్త్రాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించే విధంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులమంతా కష్టపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ అధ్యక్షుడు అంబకపల్లి శ్రీకాంత్, వేముల మండల అధ్యక్షుడు మహేంద్ర పాల్గొన్నారు.

# సిద్ధం బస్సు యాత్రను జయప్రదం చేయాలి

## వైఎస్ఆర్సిపి శ్రేణులు పిలుపు



పులివెందుల మనజనప్రగతి మార్చి 26:-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం లోని ఇడుపులపాయలోనే తన తండ్రి ఘాట్ దగ్గర నివాళులర్పించి ఎన్నికల ప్రచారాన్ని ఇడుపులపాయి నుండి ఇచ్చాపురం వరకు 21రోజులు పాటు నిర్వహిస్తున్న బస్సు యాత్ర జయప్రదానికై ప్రతి ఒక్కరూ రావాలని వైఎస్సార్సీపి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప,సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి,నూర్ భాషా సంఘం డైరెక్టర్ రసూల్,మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజుల్లా,జేపీసీ కన్వీనర్ లో చంద్రమౌళి,కౌన్సిలర్లు కోడి రమణ,కిషోర్ స్థానిక మనోహర్ రెడ్డి ఇంటిదగ్గర నిర్వహించిన విలేకరుల సమావేశంలో పిలుపునివ్వడం జరిగినది.అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2019నుండి వైయస్సార్ సిపి అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలుపుతూ ప్రజల మనిషిగా నిరంతరం ప్రజలలో ఉండడానికి ప్రజలకు పూర్తి సంక్షేమాన్ని అందించడంలో ముందున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహిస్తున్న ఇడుపులపాయ నుండి ఇచ్చాపురం వరకు 21రోజులు నిర్వహించే బస్సు యాత్రను ప్రతి ఒక్క వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జోరుగా ఎన్నికల ప్రచారం



అనంతపురం బ్యూరో మన జనప్రగతి మర్చి 26:- పెనుకొండ నియోజకవర్గం మంగళవారం ఎన్నికల ప్రచారం ను టీడీపీ, బీజేపీ, జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ నిర్వహించారు. పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలో 14 వార్డు,15 వార్డులో టీడీపీ, బీజేపీ జనసేన నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రజలతో మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడు మద్దతుగా నిలవాలని కోరారు. ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబు నాయుడుని చేసుకుంటేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అందించే పథకాలను వివరించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ సిటీ పనులను సమీక్షించిన కమిషనర్ అదితి సింగ్



తిరుపతి మన జనప్రగతి మార్చి 26:- తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ద్వారా చేపట్టిన పనులపై మంగళవారం స్మార్ట్ సిటీ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, పనులు చేపట్టిన కాంట్రాక్టర్లతో తిరుపతి స్మార్ట్ సిటీ ఎం.డి, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ సమీక్షించారు. ఐట్రిపుల్ సి పనులు చాలా నెమ్మదిగా నడుస్తున్నాయని, పనులు వేగవంతం చేయాలన్నారు. కచ్ఛిఫ ఆర్ట్ బ్లాక్ వద్ద ఏర్పాటు చేయబోవు కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. వినాయకసాగర్లో పూర్తి చేయవల్సిన పనులపై సమీక్షిస్తూ పనుల వేగవంతంపై దృష్టి సారించాలని, వినాయకసాగర్ ముందర నిర్మించే షాపు నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా మల్టి లెవల్ కార్ పార్కింగ్ పనులు, ఇతర పనుల స్థితి గతులపై చర్చించి పనుల వేగవంతానికి కాంట్రాక్టర్లు పని చేయాలని, నిర్మాణాల పనులపై అధికారులు దృషి సారించాలని తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ఎం.డి, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ ఐఏఎస్ తెలిపారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిఈఈ విజయకుమార్ రెడ్డి, ఏయికాం సంస్థ ప్రతినిధి భాలాజీ, స్మార్ట్ సిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# పులివెందుల వాసిపై కోడి కత్తులతో దాడి చేసి హత్య యత్నం



మదనపల్లె మన జనప్రగతి మార్చి 26:- పులివెందుల వాసిపై కోడి కత్తులతో దాడి చేసి హత్యా యత్నంకు పాల్పడ్డ ఘటన మంగళవారం మదనపల్లె ల్లో వెలుగు చూసింది. తీవ్రకలకలం రేపిన ఘటనపై ఆస్పత్రి ఔట్ పోస్టు పోలీసుల కథనం.. పులివెందులకు చెందిన శ్రీనివాసులు తన చెల్లెలు ను మదనపల్లె మండలంలోని సీటీఎంలో కాపురం ఉంటున్న శేఖర్ కు ఇచ్చి పెళ్లి చేశాడు. కొంత కాలానికి శేఖర్ చనిపోవడంతో వారి దగ్గరి బంధువులు ఆమె ఆస్తిపై కన్నేశారు. కొంత కాలంగా ఆమెను బెదిరిస్తూ వేడిస్తుండ డంతో అన్నకు ఫోన్ చేసిసీటీఎం కు పిలుసుకుంది. ఆస్తికోసం గొడవలు వద్దని శ్రీనివాసులు బంధువులకు నచ్చజేప్పారు. వినకపోవడంతో వారిపై తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో అగ్రహించిన ప్రత్యర్థులు ఇద్దరు కలసి రాత్రి శ్రీనివాసులు పై కోడి కత్తెతో దాడి చేసి హత్యా యత్నంకు వడిగట్టారు. తీవ్రంగా గాయపడ్డ బాదితున్ని స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించగా డాక్టర్లు వైద్యం అందించారు. ప్రాణాపాయం లేదని చెప్పడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. తాలుక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు

# ప్రభుత్వ ఉద్యోగులు.. ఎన్నికల కోడ్‌ను తూచా తప్పక పాటించాలి

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు




కడప మన జనప్రగతి మార్చి 26 : - భారత ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నపుడు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక ప్రవర్తనా నియమావళి వర్తిస్తుందని.. ఎన్నికల నియమావళిని తూచా తప్పక పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు వి.విజయ్ రామరాజు జిల్లాలోని ప్రతి ప్రభుత్వ ఉద్యోగులకు సూచించారు. సాధారణ ఎన్నికలు-2024 షెడ్యూలు విడుదల చేసినప్పటి నుండి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని.. ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల కమీషన్ నిబంధనలకు లోబడి విధులను నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. ఆ మేరకు ప్రవర్తన నియమావళిని, చేపట్టాల్సిన విధులను జిల్లా కలెక్టర్ తెలియజేసారు. ప్రభుత్వోద్యోగుల ప్రవర్తన తీరు నిష్పక్షపాతంగా ఉండాలి. ఏ రాజకీయ పార్టీకీ, అభ్యర్థికీ అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే సందేహాలు, ఆరోపణలకు ఆస్కారమివ్వకూడదు. ఉద్యోగులు రాజకీయ పార్టీలు నిర్వహించే కార్యక్రమంలో పాల్గొన్నా, పార్టీల నుంచి ప్రయోజనం, బహుమతులు పొందినా, అనుచితంగా ప్రభావితం చేసేందుకు ప్రయత్నించినా అది ఎన్నికల ప్రవర్తన నియమావళికి విరుద్ధం. నిబంధనలు ఉల్లంఘించిన ప్రభుత్వోద్యోగులపై ఐపీసీ సెక్షన్ 171, 123తో పాటు ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 134, 134ఏ సెక్షన్ల కింద చట్టపరమైన, క్రమశిక్షణ చర్యలు తీసుకుంటాం. భార్య/భర్త రాజకీయ రంగంలో ఉన్న ప్రభుత్వోద్యోగులు ఎన్నికలు పూర్తయ్యే వరకూ సెలవు లేదా పర్యటనలపై వెళ్లాలంటే తప్పనిసరిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి అనుమతి తీసుకోవాల్సిందే. ఎన్నికల నిర్వహణతో సంబంధమున్న అధికారుల బదిలీలపై నిషేధం ఉంటుంది.ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, మంత్రులు సహా ఇతర రాజకీయ నాయకుల ఫొటోలేవీ ప్రభుత్వ భవనాల్లో ప్రదర్శించకూడదు.మంత్రులు, రాజకీయ నాయకులెవరూ అధికారులతో వ్యక్తిగతంగా, సామూహికంగా వీడియో కాన్ఫరెన్సు నిర్వహించరాదు.

# తాడిపత్రి అభివృద్ధిని కొనసాగించండి

## పాఠశాలలు ఆసుపత్రులు కొత్తవి కట్టారు



ఉరవకొండ మన జనప్రగతి మార్చి 26:- తాడిపత్రి లో వైఎస్సార్సీపీ ఐటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఐటీ జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం లో విద్యా వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు ఆస్పత్రులని కొత్తవి నిర్మించి పేదల అభ్యున్నతే ధ్యేయంగా పాలన కొనసాగించారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చి వైద్యరంగంలో నూతన శకానికి నాంది పలికారన్నారు. అరోగ్యశ్రీ ని 5 లక్షల నుండి ఏకంగా 25 లక్షలకు పెంచారన్నారు.తాడిపత్రి నియోజవర్గంలో ఫ్యాక్షన్ అన్న పదం వినపడకుండా ఉక్కుపాదంతో అనచివేసి శాంతి భద్రతలను నెలకొల్పారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క ఫ్యాక్షన్ హత్య జరక్కుండా ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకున్నారన్నారు.తెలుగుదేశం నాయకులు సామాన్య గోడవలని పాత గోడవలని బయటకు తీస్తూ ప్రభుత్వం కి చెడ్డపేరు తెచ్చేలా చెయ్యడం సిగ్గుచేటు అన్నారు.తాడిపత్రి నియోజవర్గంలో ఎక్కడ ఎవరికి సమస్య వచ్చినా సొంతమనిషిలా పెద్దారెడ్డి అండగా నిలిచారన్నారు. .భవిసత్తులో కూడా నియోజవర్గం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దారెడ్డి కి అండగా నిలబడలన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపి విద్యార్థి విభాగం అధికార ప్రతినిధి గంగులకుంట కేశవ్ రెడ్డిసోసియేల్ మీడియా కన్వీనర్ ప్రభాకర్,వినోద్ కుమార్ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చిరంజీవి అభిమానుల మజ్జిగ పంపిణీ



అనంతపురం బ్యూరో మన జనప్రగతి మర్చి26:- అనంతపురం జిల్లా రాయదుర్గం నందు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి బిఎం నాదల్ చలివేంద్రం ప్రారంభించారు. పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి సేవా సమితి మరియు మెగా పవర్ స్టార్ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక నేతాజీ రోడ్డు నందు వేసవికాలం సందర్భంగా చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. మరియు మజ్జిగ వంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెగా ఫ్యామిలీ అభిమానులు జె వివి రాష్ట్ర కార్యదర్శి బి య%శీ% నాదల్, పట్టణ అధ్యక్షులు హరి కృష్ణ. డీటీ గౌతమ్ మాట్లాడుతూ... మంగళవారం 27వ తేది గణేష్ టెంపుల్ నందు ప్రధాన రక్తదాన శిబిరాన్ని మరియు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. కావున మెగా అభిమానులు జన సైనికులు, స్వచ్ఛంద సేవా సంస్థలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# రాజకీయ లబ్ది కోసం టీడీపీ అసత్య ప్రచారాలు చేస్తోంది



ఉరవకొండ మన జనప్రగతి మార్చి 26:-అన్నమయ్య జిల్లా మాధవవరం గ్రామంలో చేనేత కార్మికుడు సుబ్బారావు తన కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకోవడం అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన అన్యాయం, మోసం కారణంగానే జరిగిందని వైస్సార్సీపీ చేనేత విభాగం నాయకులు స్పష్టం చేశారు. ఈ ఆత్మహత్యల ఘటన తమను తీవ్రంగా కలిచి వేసిందన్నారు. మాధవవరం గ్రామంలో చేనేత కార్మికుడు సుబ్బారావు కుటుంబం ఆత్మహత్యపై ఉరవకొండ తెలుగుదేశం పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్న నేపథ్యంలో మంగళవారం ఉరవకొండ వైస్సార్సీపీ కార్యాలయంలో ఆ విభాగం నేతలు చందా చంద్రమ్మ, చంగల మహేష్, ఎంసి నాగభూషణం, మిడతలు చంద్రమౌళీ, కొత్తపల్లి హరి, గట్టు ఎర్రిస్వామి, నిమ్మల వెంకటరమణ తదితరులువిలేఖరుల సమావేశం నిర్వహించారు. టీడీపీ నాయకుల దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. ఒంటిమిట్ట మండలం మాధవవరం గ్రామంలో చేనేత కార్మికుల కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. 2015 లో సుబ్బారావు 3 ఎకరాల పొలం కొన్నారని అప్పటి టీడీపీ నేతలు అక్రమాలకు పాల్పడి ఆ భూమిని వేరే వ్యక్తుల పేరుమీద ఆన్లైన్ లో ఎక్కించారని వెల్లడించారు.ఇటీవల కాలంలో ఆ పొలాన్ని అమ్మలని ఆయన ప్రయత్నాలు చేసారు. అయితే 2017 లోనే అది ఆన్లైన్ లో ఇతరుల పేరు మీద నమోదు కావడంతో భూమి అమ్ముడు పోలేదని చెప్పారు. ఒకవైపు టీడీపీ నేతలకు కొమ్ము కాసిన కొందరు అధికారుల అవినీతి, మరోవైపు భూ వివాదం కారణంగా సుబ్బారావు మనస్తాపానికి గురై తన కుటుంబంతో సహా ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. టీడీపీ నాయకులకు ఇవేవీ పట్టనట్లు అసలు నిజాలు తెలుసుకోకుండా వైస్సార్సీపీ ప్రభుత్వం పై బురద జల్లుతున్నారని విమర్శించారు. కేవలం వచ్చే ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ఇటువంటి నీచ రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుబ్బారావు కుటుంబాన్ని తమ ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని ఇప్పటికే పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ జింక విజయలక్ష్మి విరాళాల ద్వారా సేకరించిన రూ.4 లక్షల రూపాయలు ఆ కుటుంబానికి అందించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. టీడీపీ నాయకులు వాస్తవాలు తెలుసుకుని వీలైతే ఆ కుటుంబానికి సాయం అందించాలని రాజకీయ స్వార్థం కోసం ఎవరూ రాజకీయాలు చేయవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వేల్పుల వాసుదేవుడు, సాధు వెంకటస్వామి, బీరే శివ,కాసుల అంజి, అరె రాజా,కామర్తి ఎర్రిస్వామి, అమర్నాథ్, గిరెప్ప, పుల్లా బొజ్జన్న, శంకర, బాలాజీ, కరూర్ వెంకటేష్, రామన్న తదితరులు పాల్గొన్నారు.

# పామిడిలో దొంగలు హల్చల్



అనంతపురం బ్యూరో మన జనప్రగతి మర్చి 26:- అనంతపురం జిల్లా పామిడి పట్టణంలో సోమవారం రాత్రి ఏడు దుకాణాలలో దొంగలు చొరబడారు. స్థానిక ఎదులపల్లి రోడ్ లో ఓ మెడికల్ షాప్, టీ స్టాల్, కిరాణా షాప్ మరియు పోలీస్ స్టేషన్ ఎదురుగా చెప్పుల షాప్, ల్యాండ్రి, సిమ్ లు షాప్, పరుపుల షాపులలో తాళాలు విరగొట్టి అందులో ఉన్న నగదు, సిగరెట్ లను తీసుకెళ్లారని బాధితులు తెలిపారు. పోలీసు పెల్లి దొంగలు చెరువుగడ్డ షాపులను పరిశీలించారు.

# ప్రజాగళం సభను విజయవంతం చేయండి



అనంతపురం బ్యూరో మన జనప్రగతి మర్చి 26:- రాప్తాడు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పరిటాల సునీత పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ... నియోజకవర్గంలో ఈనెల 28 చంద్రబాబు ప్రజా గళం సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభకు అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా ప్రజలు తరలి వచ్చి సభను విజయవంతం చేయాలన్నారు.

# గుంతకల్లు అసెంబ్లీ టికెట్ యాదవులకు కేటాయించాలి

## యాదవ సంక్షేమ సంఘం డిమాండ్



అనంతపురం బ్యూరో మన జనప్రగతి మర్చి 26:- అనంతపురం జిల్లా గుంతకల్లు అసెంబ్లీ టీడీపీ టికెట్ యాదవులకు కేటాయించాలని గుత్తి యాదవ సంక్షేమ సంఘం కోరింది. గుత్తి శివారులోని అనంతపురం రోడ్డులో ఉన్న అవెూఘ్ం హెూటల్లో మంగళవారం యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశం వారు మాట్లాడారు. గుంతకల్లు నియోజకవర్గంలో యాదవుల జనాభా ప్రాతిపదికన దాదాపు 60వేల మంది ఉన్నామన్నారు. నియోజకవర్గ పరిధిలో వాల్మీకుల పాలన, వైశ్యుల పాలన, గౌడ్ల పాలన, రెడ్ల పాలన చూశామన్నారు. 2019 ఎన్నికల ప్రచారంలో గుత్తి పట్టణంలో నిర్వహించిన మీ భవిష్యత్తు - నా భాద్యత బహిరంగ సభలో యాదవులకు రాజకీయ గుర్తింపు కల్పిస్తానని అప్పటి ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని వెల్లడించారు. 2024 ఎన్నికల్లో గుంతకల్లు అసెంబ్లీ స్థానానికి యాదవులకు కేటాయించి ఇచ్చిన హామీని నిలుపుకోవాలని కోరారు. యాదవులకు కేటాయిస్తే మునుపెన్నడూ రాని విధంగా అత్యధిక మెజారిటీతో టీడీపీ జెండా ఎగురవేస్తామని తెలిపారు. యాదవుల సంక్షేమ సంఘం ద్వారా యాదవుల రాజకీయ గుర్తింపు కోసం భవిష్యత్తు కార్యాచరణ చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ శ్రీనివాస యాదవ్(108 శీన), ప్రెసిడెంట్ ఓబయ్య యాదవ్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణ యాదవ్, ఏకాంత యాదవ్, రమేష్ యాదవ్, శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి బృందం వాహనం తనిఖీ

## 14 కిలోల వెండి స్వాధీనం



చిత్తూరు మన జనప్రగతి మార్చి 26 :-దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర, జిల్లాల సరిహద్దుల్లో పోలీసులు చెక్‌పోస్టులు పెట్టి వాహనాలను తనిఖీ చేస్తున్నారు.ఈ క్రమంలో చిత్తూరు జిల్లాలో పోలీసుల తనిఖీల్లో విచిత్రం చోటు చేసుకుంది. మంగళవారం ఉదయం చిత్తూరు జిల్లా యాదమరి మండ లంలోని బైపాస్ రోడ్డులో పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. అయితే, బెంగళూరు నుంచి నెల్లూరు వెళ్తున్న పెళ్లి బృందం వాహనాన్ని ఆపి పూర్తిగా తనిఖీ చేశారు. అనంతరం వివాహం సంద ర్భంగా పెళ్లి కూతురికి తీసు కెళ్తున్న సారెను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.సరైన ఆధారాలు చూపక పోవ డంతో సుమారు సారె లో ఉన్న 14 కిలోల వెండి వస్తువులను పోలీసులు సీజ్ చేశారు.వివాహానికి వెళ్తున్నామని చెప్పినా.. తమ విడిచి పెట్టలేదని, పెళ్లి కూతురు సారెను కూడా సీజ్ చేయడం దుర్మార్గమని పెళ్లి బృందం పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు

# 50 వేలకు మించి నగదు తీసుకెళ్లరాదు

## ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది

రాయచోటి మన జనప్రగతి మార్చి 26:- రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైన విషయం అందరికీ తెలిసినది.ఈ ఎన్నికలకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికల కమిషన్ గట్టిచర్యలను తీసుకుంటోంది. ఈ చర్యల్లో భాగంగా రాయచోటి పట్టణ శివారు ప్రాంతమైన మొసల్‌రెడ్డిగారిపల్లె వద్దERDO ఉషారాణి నేతృత్వంలో ఫ్లైయింగ్ స్క్వాడ్ సిబ్బంది వాహనాల తనిఖీని చేపట్టారు. ఈసందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ 50వేలకు రూపాయల కు మించి నగదును తీసుకెళ్లరాదని అలా ఏదైనా అత్యవసర సమయాల్లో నగదు అవసరమైతే సంబంధిత అధికారుల వద్ద తప్పనిసరిగా అనుమతి తీసుకోవాల్సిందిగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ జె కృష్ణ కిషోర్, రామ్మోహన్ నాయక్ లు పాల్గొన్నారు.

# బస్సు-స్కూటర్ ఢీ

## ఇద్దరు టెన్త్ విద్యార్థుల పరిస్థితి విషమం



రైల్వే కోడూరు మన జనప్రగతి మార్చి 26:- రైల్వే కోడూరు మండలం సెట్టిగుంట పంచాయతీ లక్ష్మీకారి పల్లి జడ్పీ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న జస్వంత్, సాహిల్ అనే విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్ష బయాలజికల్ సైన్స్ ను రైల్వేకోడూరులో పరీక్ష రాసి తమ గ్రామానికి తిరిగి వెళుతుండగా మార్గమధ్యంలో మారావారిపల్లి గ్రామం వద్ద బస్సును ఢీకొనడం జరిగింది. దీంతో జస్వంత్, సాహిల్ అనే ఇద్దరు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు, వారి పరిస్థితి విషమంగా ఉండడంతో సంఘటనా స్థలంలో ఉన్న స్థానికులు హుటాహుటిన తిరుపతి ప్రైవేట్ ఆసుపత్రికి తరలించడం జరిగింది. వారి పరిస్థితి విషమంగా ఉందని సమీప బంధువులు తెలిపారు. అలాగే సంఘటన స్థలంలో బస్సు కోసం వేచి ఉన్న తొమ్మిదవ తరగతి చదువుతున్న మనోజ్ అనే విద్యార్థికి కూడా తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి జరిగిన సంఘటనపై విచారణ జరుపుతామని తెలిపారు.